
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ


నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 368 | హైదరాబాద్ | ఆదివారం | 22 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




## జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

- ఏచూరి ఉండివుంటే ఇలంటి వాటిపై పోరాడేవారు
- ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో సీఎం రేవంత్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని బీజేపీ చూస్తోందని.. ఇలాంటి సమయంలో సీతారం ఏచూరి లేకపోవడం దేశానికే తీరని లోటు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రాల మధ్య ఐక్యత దెబ్బతీసే కుట్ర జమిలి ఎన్నికల రూపంలో ఇప్పుడు జరుగుతుందని ఆయన చెప్పుకొచ్చారు. యూనియన్ ఆఫ్ స్టేట్స్ స్పిరిట్ ను దెబ్బతీసేందుకే బీజేపీ ఈ ఎన్నికల కుట్ర చేస్తోందన్నారు. జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా

వివరాలు 2లో

## ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:** దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షిఆత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

## 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

సొంత బావమరిది కంపెనీకి టెండర్లు కట్టబెట్టిన సిఎం

బిజెపి ప్రభుత్వం విచారన జరపాలని కెటిఆర్ డిమాండ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు

వివరాలు 2లో

## ప్రజల విశ్వాసానికి తూట్లు

- తిరుమల లడ్డూ కల్తీపై కిషన్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. ఈమేరకు కిషన్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏటా కోట్లాది మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హిందువులు ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించారు. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదని చెప్పారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నానని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారని అన్నారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారని అన్నారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి

వివరాలు 2లో



## 28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము

రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజ్గ్ ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- జలమయం అయిన లోతట్టు ప్రాంతాలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** భాగ్యనగరం లో భారీ వర్షం పడుతోంది. నగరంలో కుండపోతగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం ధాటికి లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడుతోంది. వర్షం ధాటికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపో యారు.కోఠి, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, నారాయ ణగూడ, ముషీరాబాద్, సికింద్రాబాద్, హిమాయత్ నగర్, ముషీ రాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడ, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కంటోన్మెం ట్, నాగోల్, తార్నాక, నాంపల్లి, లక్డీ కపూల్, బంజా రాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట,

వివరాలు 2లో

## ఐటిడిఏను బలోపేతం చేస్తాం: సీతక్క

2లో



## యథా రాజా తథా పోలీసులు

### - రాష్ట్ర ప్రభుత్వ తీరుపై హరీష్ మండిపాటు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే.. సీనియర్ పోలీస్ అధికారులు పడిన కష్టమంతా వృథా అవుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు పోలీసు అధికారులకు సంబంధించి అవినీతి ఆరోపణలపై వచ్చిన కథనాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. యువ అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వాలు ఆదర్శంగా ఉండి, వాళ్లకి పని పట్ల నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని నేర్పించాలన్నారు. కానీ 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు రాష్ట్రంలో పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు. భారాస అధినేత కేసీఆర్ ఆలోచనలతో గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఆ ప్రక్రియలో ఎందరో తెలంగాణ సీనియర్ ఐపీఎస్ పోలీస్ అధికారుల పాత్ర కచ్చితంగా ఉందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే పోలీస్ అధికారులు పడ్డ కష్టమంతా వృథా అవుతుందన్నారు. ఒక్కసారి ఈ విషయాన్ని తెలంగాణ సీనియర్ పోలీస్ అధికారులు పునరాలోచించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళు లర్పించిన ముఖ్యమంత్రి

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:** తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల కోరిక మేరకు తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు.ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హెూదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారన్నారు. కాగా, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈ నెల 27న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సహచర మంత్రి వర్గం మంత్రి వర్గం,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శాంతితోనే ఏదైనా సాధించవచ్చు

### - కన్హా సెంటర్ కార్యక్రమాలు అభినందనీయం: ఉత్తమ్

**తెలంగాణ వీణ/రంగారెడ్డి,సెప్టెంబర్21:** శాంతియుత వాతావరణమే మానవ అభివృద్ధికి కారకమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శాంతితో ఏదైనా సాధించవచ్చున్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనం లో 3 రోజుల పాటు యువ సమ్మేళనం జరుగుతుంది. రెండో రోజు శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మార్టిన్ రైజర్ (వరల్డ్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు), నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఇంకా ఈ సదస్సుకు పలు దేశాలకు చెందిన వివిధ రంగాల యువత హాజరయ్యారు. ఈ సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..... ప్రపంచ వ్యాప్తంగా కొన్ని చోట్ల యుద్ధ వాతావరణం ఉందని .. ఇలాంటి సమయంలో శాంతి, సామరస్యం, సద్భావన పెంచడానికి రామకృష్ణ మిషన్ చేస్తున్న కృషిని అభినందించారు. గతంలో బంజరు భూమిగా ఉన్న కన్హా ప్రాంతాన్ని అద్భుతం గా తీర్చిదిద్దామని, కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కన్హా సెంటర్ కు సహాయ సహకారాలుంటాయని అన్నారు. మెడిటేషన్, స్పిరిట్యుయల్ లో కన్హా వాళ్ళు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. కన్హా లో కార్యక్రమాల్లో పాల్గొంటే సమాజానికి మేలు జరుగుతుందన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి)

అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, కొండాపూర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్ట్రిక్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఇక ఆఫీస్‌ల నుంచి ఇంటికి వెళ్లే సమ యం లో వర్షం కురుస్తుండటంతో ఉద్యోగులు అవస్థలు పడుతు న్నారు. వర్షం కారణంగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదా రులు ఇక్కట్లు పడుతున్నారు.నగర వ్యాప్తంగా మరో గంట పాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ వాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలకు జీహెచ్ఎంసీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ఎవరు బయటికి రావద్దంటూ జీహెచ్ఎంసీ హెచ్చరించింది.



# జమిలి ముసుగులో దేశాన్ని కబళించే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రజాస్వామిక వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయడానికి సీతారాం లేకపోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభకు రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. చనిపోయాక కూడా ప్రజలకు ఉపయోగపడ్డ గొప్ప నేత సీతారం ఏచూరి అని కొనియాడారు.కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన సీతారాం ఏచూరి దాదాపు నాలుగు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి సేవలు మరువలేనివని, దేశంలో అందరికీ సుపరిచితులయ్యారని చెప్పారు. సీతారాం ఏచూరి లోటు పూడ్చలేనిదని సిఎం అన్నారు. దేశంలో ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు అని గుర్తుచేశారు.

రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ తీసుకురావడంలో ఆయన కృషి గొప్పదని వివరించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో కమ్యూనిస్టుల పాత్ర చాలా కీలకమన్నారు. ఉపాధి హామి, ఆహార భద్రత పథకాలు కమ్యూనిస్టుల ఆలోచనలతోనే వచ్చాయన్నారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని ఈ రోజుల్లో సీతారాం ఏచూరి ఒకే పార్టీలో ఉన్నారని... ఉన్నత కుటుంబంలో పుట్టి.. అణగారిన వర్గాల వారి కోసం సీతారాం ఏచూరి పోరాడారని అన్నారు. సీతారాం ఏచూరి జీవితం యువనా యకులకు ఆదర్శమని అన్నారు. ఈ సభలో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తాను,సీతారాం జేఎన్ యూలో చదువుకున్నామని ..అక్కడే వారితో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఇందిరాగాంధీ యూనివర్శిటీకి వీసీగా ఉన్నారని.. ఆమె రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చామన్నారు. ఎమర్జన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి.. ఎత్తివేసిన తరువాత కాలేజీలో చేరామన్నారు. ఏచూరికి హైదరాబాద్‌లోనే వామపక్ష భావాలు ఉండేవని.. ఆయన మూడుసార్లు జేఎన్‌యూ అధ్యక్షులుగా పనిచశారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. క్యాంపస్‌లో విద్యార్థుల అణచివేత ఉండొద్దని పోరాటం చేశారు సెక్యూలర్ ప్రజాస్వామిక విలువలు కాపాడటానికి అన్ని పార్టీలను ఏకం చేయడానికి ఏచూరి ఎంతో కృషి చేశారని తెలిపారు. తేడాలు పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే ఏచూరికిచ్చే నివాళి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాలుగు విషయాలు ఏచూరి మన ముందు నిర్దేశిరచిన లక్ష్యాలు అని చెప్పారు. తేడాలను పక్కనపెట్టి దేశాన్ని కాపాడుకోవడమే మన ఏచూరికి ఇచ్చే నివాళులు అని అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ శనివారం రవీంద్రభారతిలో సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీతారాం ఏచూరికి నివాళి అర్పించారు.

# 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ది చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు.రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు.

## ప్రజల విశ్వాసానికి తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు తిరుపతిలో అన్య మత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేశారు. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలని అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఐటిడిఏను బలోపేతం చేస్తాం: సీతక్క

**తెలంగాణ వీణ/ఆదిలాబాద్, సెప్టెంబరు 21:**ఆదిలాబాద్ జిల్లా అంటే సీఎం రేవంత్ రెడ్డికి అమితమైన ప్రేమ అని మంత్రి సీతక్క అన్నారు. త్వరలో ఈ ప్రాంత సమస్యలను గుర్తించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. శనివారం ఉట్నూర్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడు తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీడీఏ నిధులకు నోచుకో లేదని.. తమ ప్రభుత్వంలో ఐటీడీఏను బలోపేతం చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ ప్రాంతంలో ఆడబిడ్డలను పెళ్లిళ్లు చేసుకొని కొందరు భూములు రాయించుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, త్వరలో దీనిపై నివేదికలను తెప్పిం చుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




### మార్కెట్ అవసరాలకు

## అనుగుణంగా స్కిల్స్

**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 21:**

మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. సచివాల యంలో కార్మిక, ఉపాధి క ల్పన శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్తపడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఐటీఐ, ఏటీసీలేని అసెంబ్లీ సెగ్మెంట్లను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## హెచ్‌బిటిలకు దరఖాస్తుల ఆహ్వానం

### - చిట్యాల ఆదర్శ పాఠశాల కళాశాల, ఇంచార్జీ ప్రిన్సిపాల్ రమేష్

**తెలంగాణ వీణ/చిట్యాల, సెప్టెంబర్ 21:** జయశంకర్, భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో( మోడల్ స్కూల్) గంటల ప్రాతిపదికన ఆంగ్ల మాధ్యమంలో పనిచేయుటకు దరఖాస్తులు కోరుతున్నారు. పి.జి.టివిభాగంలో పొలిటికల్ సైన్స్ -1ఎకనామిక్స్ -1టి.జి.టి. విభాగంలో తెలుగు -1 ఇంగ్లీష్ - 1 సోషల్-1సబ్జెక్టులు ఖాళీగా ఉన్నాయని వీటికి పి.జి.టి లు తొమ్మిదవ తరగతి నుండి,, 12వ తరగతి వరకు బోధించవలసి ఉంటుంది. టి.జి.టి.లు ఆరో తరగతి నుండి 8వ,తరగతి వరకు బోధించ వలసి ఉంటుందని తెలిపారు. పీ.జీ.టీ దరఖాస్తుదారులు, తమకు సంబంధించిన సబ్జెక్టులలో పీజీ బీఈడీ, పూర్తి చేసి అర్హత కలిగి ఉండాలి టీజీటీ దరఖాస్తుదారులు డిగ్రీ. బిఈడి. టెట్ అర్హత కలిగి ఉండాలి అని అన్నారు దరఖాస్తులు ఈనెల 24-9-2024.వరకు స్వీకరిస్తామని తెలిపారు.

## వరద బాధితులు కాలనీ వాసులకు చీరలు , రైస్ బ్యాగుల పంపిణి



**తెలంగాణ వీణ/ఖమ్మం, సెప్టెంబర్ 21 :** కవిరాజ నగర్ 11వ డివిజన్ రోడ్ నెంబర్ 14 ,15, లో వరద బాధితు లకు బండివిజయ ప్రజా ప్రనిది ధ్వరా సమక్షంలో మహిళా వరద బాధితులు కాలనీ వాసులు కు చీరలు , రైస్ బ్యాగులు పంపిణి చేసారు. జిల్లా ప్రజా ప్రతి నిది కేసరీ పద్దమజా రెడ్డి , ప్రముఖ మహిళా మండపు విజయ లక్ష్మి , అవాడి టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కే స్ నాయుడు మరియు కాలనీ మహిళ , సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 28న జాతీయ మెగా లోక్ అదాలత్

### - గంగాధర ఎస్సై జి నరేందర్ రెడ్డి



**తెలంగాణ వీణ/గంగాధర, సెప్టెంబర్ 21 :**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోఈనెల 28న కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణ లో జాతీయ మెగా లోక్ అదాలత్ ఉంటుంది అని కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని గంగాధర ఎస్సై జి నరేందర్ రెడ్డి గారు అన్నారు శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడినారు చిన్న చిన్న కేసులకు కోర్ట్ ల వెంబడి తిరుగుతూ తమ విలువైన సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని సూచించారు. కచ్చిదారులు ఒకరినొకరు అర్థం చేసుకొని ఇరువర్గాలు గంగాధర పోలీస్ స్టేషన్ లో వస్తే వారి కేసులు పరిష్కరించుకోవచ్చని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డితెలిపినారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**తెలంగాణ వీణ/ఖమ్మం, సెప్టెంబరు 21 :** ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన గౌరవ అధ్యక్షులు కంచర్ల దయాకర్ పుట్టినరోజు సందర్భంగా కల్వరి టెంపుల్ వారి సహకారంతో ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు మరియు ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ ఆధ్వర్యంలో కల్వరి టెంపుల్ సతీష్ వారి బృందంతో కలిసి వరద బాధితుల 50 కుటుంబాలకు ఐదు కేజీల రైస్ , కేజీ ఆయిల్ ప్యాకెట్ , కేజీ గోధుమపిండి , కేజీ రవ్వ , 1/2 కేజీ చింతపండు , రెండు కేజీలు ఉల్లిగడ్డలు , ఉప్పు ప్యాకెట్ , కారం ప్యాకెట్, పసుపు ప్యాకెట్ , కేజీ పంచదార వంటి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు . అనంతరం శాలువాలతో సన్మానించి కేక్ కటింగ్ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృథ్వి , స్థానిక సేవకుడు శ్రీనివాసరావు , సుధాకర్ , శ్రీనివాస్ రెడ్డి , ఎస్ కే నజీర్ , వినయ్ మరియు దైవజనులు పాల్గొన్నారు



# అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ

### - నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్
### - ఏచూరీతో మాబంధం రక్త సంబంధం
### - రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కెటిఆర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్21:** అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు






కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కామ్రేడ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు.ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది.

అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుంద నడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగ లిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

---

# అరికెపూడి నేతృత్వంలో తొలిసారి పిఎసి భేటీ

### - సమావేశాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్
### - చైర్మన్ నయామకమే తప్పన్న ప్రశాంతరెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,సెప్టెంబర్21:** తొలిసారి ఏర్పడ్డ పిఎసి భేటీని విపక్ష బిఆర్ఎస్ బహిష్కరించింది. తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో పీఏసీ సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ అరెకపూడి గాంధీ అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు, పీఏసీ సభ్యులు హాజరయ్యారు. పీఏసీ సమావేశాన్ని భారాస సభ్యులు బహిష్కరించారు. ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించడంపై శ్రీధర్‌బాబును నిలదీశారు. పీఏసీ ఎంపిక తీరును నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించామని భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఎంపిక అప్రజాస్వామికంగా జరిగిందన్నారు. ఇటీవల పీఏసీ ఛైర్మన్‌గా అరెకపూడి గాంధీని నియమించ డాన్ని భారాస నేతలు విమర్శించారు. ఈక్రమంలో భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, గాంధీ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకున్నారు. అరికెపూడి నియామకం తరవాత శనివారం తొలిసారిగా పీఏసీ సమావేశమైంది. అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన కాసేపటికే బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వాదానికి దిగారు. అర్హత లేని గాంధీకి పీఏసీ ఛైర్మన్‌గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 11 గంటల తర్వాత సమావేశమైన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబుతోపాటు సభ్యులైన ప్రశాంత్ రెడ్డి, రావూరి ప్రకాశ్ రెడ్డి, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గంగుల కమలాకర్, రామ్‌రావు పవార్, అహ్మద్ బిన్న అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు సహా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, బానుప్రసాద్‌రావు, జీవన్ రెడ్డి, ఎల్ రమణ హాజర య్యారు. అసెంబ్లీ కమిటీలో హాల్‌లో జరిగిన సమావేశం ప్రారం భమైన కొద్దిసేపటికి వివాదం మొదలైంది. అరికెపూడి గాంధీని



పీఏసీ ఛైర్న్‌గా నియమించడంపై బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. ఎంపిక తీరు సరిగా లేదని వాగ్వాదానికి దిగారు.వాటిలో ఒకటే ఈ ప్రజాపద్దుల కమిటీ. కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తికి పీఏసీ ఛైర్మన్ ఇవ్వడంపై బీఆర్ఎస్ మండిపడింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి తీవ్ర పదజాలంతో పార్టీ మారిన వ్యక్తులను టా÷–గ్గ్ం÷ట్ చేశారు. దీంతో రెండు రోజుల పాటు మెదక్ అంతా అల్లాడిపోయింది.

# జనక్ ప్రసాద్ కృషితో సింగరేణి కార్మికులకు లాభాల వాటా..!

**తెలంగాణ వీణ/గోదావరిఖని, 21:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జీడీకే 2వ గనిలో శనివారం ఐఎన్టియుసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ ప్రసాద్ కృషితోనే సింగరేణి కార్మికులకు మెరుగైన 33% లాభాల వాటా దక్కిందని నాయకులు ధర్మపురి, వడ్డేపల్లి దాసు, ఆరేపల్లి శ్రీనివాస్ కార్మికులకు వివరించారు. ఆర్జీ వన్ వైస్ ప్రెసిడెంట్ కే సదానందం, పిట్ సెక్రటరీ పి సదానందం అధ్యక్షతన లాభాలవాటా ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్ల పంపిణీ చేశారు. కార్మికుల సమిష్టి కృషి , జనక్ ప్రసాద్ కృషి, ప్రభుత్వ సహకారంతో సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరానికి 70.02 మిలియన్ టన్నుల ఉత్పత్తి 37,500 కోట్ల టర్నోవర్ తో 2412 కోట్ల నికర



లాభాలు సాధించిందని, కాంగ్రెస్ ప్రజా పాలనలో 33% అంటే 796 కోట్లు కార్మికులకు చెల్లించినందుకు గాను సగటున ఒక్కో కార్మికునికి 1,90వేల రూపాయలు అందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల కు 5వేల రూపాయల బోనస్ ప్రకటించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రామగుండం శాసన సభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, కోల్బెల్ట్ ఏరియా ఎమ్మెల్యేలు ఎంపీలు లాభాలవాట కృషి చేసిన జనక్ ప్రసాద్ కి కార్మికులపక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ పోతర వేన సమ్మయ్య, బేబీ శ్రీనివాస్, భాస్కర్ కిరణ్ , బ్రాంచ్ సెక్రటరీలు నీరటి సాగర్ , నాగరాజు , గుండేటి శ్రీనివాస్, సిరిపురం నర్సయ్య, రాజేశం, పాకాల సాయి కృష్ణ పాల్గోన్నారు.

---

# 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికి హెల్త్ కార్డ్స్ వర్తింప చెయ్యాలి: ఐలు పిలుపు

**తెలంగాణ వీణ/గోదావరిఖని,21:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ నిర్ణయం మేరకు ఐలు ఆధ్వర్యంలో, జూన్ 2019 సంవత్సరం నుండి బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ యిచ్చే హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు అని,అందుకుగాను తెలంగాణ రాష్ట్ర లా సెక్రెటరీ కి పోస్టు కార్డుల ఉద్యమం అధ్యక్ష కార్యదర్శులు ఆసంపల్లి రవికుమార్ రామటెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు శైలజ మాట్లాడుతూ, ఖని లో దాదాపు 70మంది 2019 జూన్ తరువాత నమోదు అయిన న్యాయవాదులు ఉన్నారు వారికి నేటికీ హెల్త్ కార్డ్స్ రాలేదు అలాగే రాష్ట్రవ్యాపీతంగా వేలమంది న్యాయవాదులకు కార్డ్స్ లేవు కావున తక్షణమే 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ హెల్త్ కార్డ్స్ యివ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గోష్క ప్రకాష్, చెందాల శైలజ మరియు ఎరుకల ప్రదీప్ కుమార్, గాదె శ్రీలత,తదితరులు పాల్గోన్నారు.

# మహిళలు మార్పు కోసం చూడకుండా మార్పుకు ప్రధాన పాత్రధారులుగా నిలవాలి: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ







**తెలంగాణ వీణ/ఓయూ:** మహిళలు మార్పు కోసం ఎదురు చూడకుండా, మార్పుకు ప్రధాన పాత్రధారులుగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. మహిళలకు సవాళ్లను ఎదుర్కొనే సత్తా ఉండాలని, అప్పుడే మహిళలు సాధికారత సాధించగలరని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ( ఐసిఎస్ఎస్ఆర్) ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఉమెన్ అకాడేమిషన్స్ కాన్ఫరెన్స్ ను శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించారు. 'ఎన్విజనింగ్ న్యూ భారత్' అనే థీమ్ ఆధారంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ తో పాటు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్పర్సన్ సుధామూర్తి, ఏబిఆర్ఎస్ఎం నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంత లక్ష్మణ్, జేఎన్ యు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ శాంతశ్రీ పండిట్ , ఎన్ హెచ్ ఆర్ సి చైర్పర్సన్ విజయభారతి, దేవసేన ఐఏఎస్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక విలువలకు అనుగుణంగా మహిళలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.విద్యకు లింగ బేధం లేదని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అన్నారు. చిన్న విషయాలకు కుంగిపోకుండా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని సూచించారు.భారతీయ సంగీత సాంస్కృతిక విలువలు స్వదేశీ ఆలోచనలను ప్రతి వినిపిస్తాయని చెప్పారు. కొత్తదనాన్ని వెతకడం కంటే సంప్రదాయ ఆలోచనలను పునర్నిర్మించి, పునరుద్ధరించడం అవసరమని ఆయన పేర్కొన్నారు అనంతరం సుధా మూర్తి మాట్లాడుతూ పురాణాల్లో మహిళలు సమాజానికి విలువలను అందించడంలో కీలక పాత్ర పోషించారని విషయాన్ని గుర్తు చేశారు. మహిళలను విమర్శించకుండా ప్రశ్నించాలని, వారికి మార్గ నిర్దేశం చేయడం తప్ప నియంత్రించకూడదని సూచించారు. విద్య లింగబేదరహితమని, ఇతరులతో కాకుండా మనతో మనం పోటీ పడడమే మక్కువగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ శక్తిని మార్పు తీసుకురావడానికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం గుంత లక్ష్మణ్ మాట్లాడుతూ మహిళా విద్యావేత్తలు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తారని కొనియాడారు. గని వీరి ప్రభావం తరగతి గదికి పరిమితం కాకుండా భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో , సమాజ అభివృద్ధికి సహకరించడంలో కూడా ఉందన్నారు. సదస్సుకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 1200 మందికి పైగా మహిళా అధ్యాపకులు హాజరయ్యారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మహిళల పాత్ర, వారి హక్కులు, వారికెదురైన సవాళ్లు వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు వివరించారు. దాదాపు 200కు పైగా పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించారని చెప్పారు.

---

## సభ్యత్వ నమోదు స్పీడ్ పెంచాలి: ఎన్విఎస్ఎస్ ప్రభాకర్





**తెలంగాణ వీణ/నాచారం:** ప్రపంచంలోనే భారతదేశాన్ని నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కృషికి తోడ్పాటునదించేందుకై బీజేపీని మరింత బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం నిర్వహించారు. మల్లాపూర్, మీర్పేట్, నాచారం డివిజన్ లకు సంభందించి నాచారంలో సభ్యత్వ నమోదు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు అనుముల మహేష్, మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి రాంప్రదీప్, తెలంగాణ ఎడ్యుకేషనల్ సెల్ కన్వీనర్ బింగి లక్ష్మణ్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో అఖిల భారత మహిళా విద్యావేత్తలు సదస్సు

**తెలంగాణ వీణ/ఓయూ:** అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహాసంగ్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ డిక్లరేషన్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించారు. హైదరాబాద్ డెకరేషన్ లో 20 అంశాల పైన 20 మంది విద్యావేత్తలు మహిళలు ఎదురకుండా సమస్యల పైన మరియు మహిళలు సమాజానికి ఎలా ఉపయోగపడుతున్నారని విశాల పైన మాట్లాడారు, దేశ నలుమూలల నుండి విద్యావేత్తలు హైదరాబాద్ డెకరేషన్ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్. శైలజ. జే ఎన్ టీ యు, ప్రొఫెసర్. డాక్టర్ లత.. హైదరాబాద్,ప్రో.శ్రీదేవి,ప్రో.కవిత తదితరులు పాల్గొన్నారు.




## నరేష్ గంధసిరికి లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో డాక్టరేట్

### - నరేష్ గంధసిరికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**తెలంగాణ వీణ/ఓయూ:** పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి కావాల్సిన జ్ఞానాన్ని అందించే పాఠ్య పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయం సబ్జెక్ట్‌లో కూసుమంచి వాసి గంధసిరి నరేష్‌కు ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ ని ప్రకటించింది. మధ్యతరగతికి చెందిన గంధసిరి సత్యం-భాగ్యమ్మల కుమారుడైన నరేష్ ఉన్నత చదువుల పై ఉన్న మక్కువతో పీహెచ్‌డీ కోర్సులో చేరారు. సిటీ కాలేజ్ ఉపన్యాసకులు డాక్టర్ చేగోని రవికుమార్ మార్గదర్శకత్వంలో పీహెచ్‌డీ పరిశోధన పూర్తి చేశారు. "ద రోల్ ఆఫ్ యూనివర్సిటీ లైబ్రరీస్ ఇన్ ప్రొవైడింగ్ మెటీరియల్స్ ఫర్ కాంపిటీటీవ్ ఎగ్జామినేషన్స్ టు ద యూసర్స్ ఇన్ తెలంగాణ" అనే అంశంలో నరేష్ పరిశోధన చేశారు. ఆయా విభాగాల నుంచి పరిశోధనకు కావాల్సిన సమాచారాన్ని సేకరించి, అలాగే వివిధ రకాల పుస్తకాలను చదివి, ప్రస్తుత పరిస్థితుల్లో లైబ్రరీ సైన్స్ ప్రాధాన్యతపై నరేష్ పరిశోధన థీసీస్ ను ఉస్మానియా యూనివర్సిటీకి సమర్పించారు. అనంతరం ఇదే అంశంలో పరిశోధనకు సంబంధించిన సెమినార్లను పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నరేష్‌కు ఈ డాక్టరేట్‌ను ప్రకటించింది. తన పరిశోధనకు సహకరించిన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ముఖ్యంగా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ అధ్యాపకులు, గైడ్ డాక్టర్ చేగోని రవికుమార్‌కు ఈ సందర్భంగా నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మట్టిలో మాణిక్యానికి ఓయూ డాక్ట రేట్ పట్టా

**తెలంగాణ వీణ/ఓయూ:** చౌలమద్ది (మారుతి నగర్) గ్రామం, మెట్ పల్లి మండలానికి చెందిన శనిగారపు విజయ్, తండ్రి శనిగారపు బోజన్న. ఉస్మానియా యూనివర్సిటీ నుండి కామర్స్ విభాగంలో""ఫైనాన్షియల్ ఇంక్ల్యూజన్ ఎమాంగ్ ఎమ్ఎస్ ఎమ్ ఇ.ఎస్ ఇన్ తెలంగాణ - ఎ సెలెక్ట్ స్టడీ ఆఫ్ ఎస్ట్ వైల్ నల్గొండ దిస్టిక్ అనే అంశం పై పరిశోదన చేసినందుకు విజయ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. విజయ్ తల్లి- తండ్రులు కుండలు తయారు చేస్తూ జీవనం కొనసాగించేవారు.ఈ సందర్భంగా విజయ్ మట్లుడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. శ్రీనివాస్, కో సూపర్ వైజర్ ప్రొఫెసర్ యస్. శ్రీనివాస మూర్తిల పర్యవేక్షణలో ఈ పరిశోదిన పూర్తిచేస్తానని నాకు సహకరించిన మా ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని అన్నారు. చౌలమద్ది గ్రామ యువకుడు డాక్టరేట్ పట్టా పొందినందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు.విజయ్ ఇటీవల వెలువడిన గురుగ్రల లెక్చరర్స్ ఫలితాలలో కామర్స్ విభాగంలో జేఎల్ గా ఉద్యోగం సాధించి మోర్తాడ్ జేసీ, ఎంజేపి ఇన్టిట్యూషన్స్(ప్రస్తుతం నిజాంబాద్ ధర్మ రం (బి) కొనసాగుతుంది)లో విధులు నిర్వర్తిస్తున్నారు.




## యాదాద్రి నృసింహుడు దర్శించుకున్న ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుమిదిని..



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుమిదినీ.ప్రత్యేక సంప్రదాయ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు గర్భాలయంలో దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం చేసిన అర్చకులు స్వామివారి లడ్డు ప్రసాదం అందచేసిన ఆలయ ఈవో భాస్కర్ రావు.



**యాదగిరిగుట్ట ఎనిమిదో వార్డు భారీ గణనాథుడు దగ్గర స్టార్ యువసేన యూత్ ఆధ్వర్యంలో పెళ్లిమేలి శ్రీధర్ గౌడ్ యాదగిరిగుట్ట మాజీ ధర్మకర్త. ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్ కోనాపురం రాజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.** - తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:



**ఓయూ జేఏసీ నాయకులు వి జె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ కూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించిన బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఓం సాయి రెంటల్స్ రాజేష్ గారు ఓయూ జేఏసీ నాయకులు ఓయూ విద్యార్థులు**

- తెలంగాణ వీణ/ఓయూ:

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహ సేవా ఫౌండేషన్

**తెలంగాణవీణ/కమలాపూర్:**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కానిపర్తి గ్రామంలో దాసరి బిక్షపతి ( 45) సంవత్సరాలు మృతి చెందాడు. అతని కుటుంబానికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతని ఇద్దరు కుమార్తెల పేరుపె రూ. 10000/- రూపాయలు సమృద్ధి యోజనా పథకంలో డిపాజిట్ చేశారు. అనంతరం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలు వ్యవహరించిన వారు స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ 2000/- రూపాయలు, స్నేహసేవా ఫౌండేషన్ వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్ రూ. 2000 /- రూపాయలు,ప్రధాన సలహాదారులు మాటూరి రమణాచారి రూ.1000/- రూపాయలు, ఫౌండేషన్ అధ్యక్షులు పాగాల నరేందర్ రెడ్డి 1500 రూపాయలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు తొగరి హనుమయ్య రూ.2500/- రూపాయలు, ప్రసాద్ (దుబాయ్ )రూ.2500/- రూపాయలు,సంయుక్త కార్యదర్శులు జనగాని కుమారస్వామి (దుకాణం )రూ. 1000/-రూపాయలు, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారాణి రూ. 500/-రూపాయలు, తొగరి అశోక్ రూ.500/- రూపాయలు, సన్నపు రాంబాబు రూ. 500/-రూపాయలు, సన్నపు, సూరయ్య( మెడికల్ )రూ. 500/-రూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు కోడిగుటి చేరాలు, జనగాని రమేష్, పెండెం ఉమారాణి, సన్నపు పద్మ , మీడియా కో ఆర్డి నెటర్ కతేర్ల క్రాంతి కుమార్ ప్రచారకార్యదర్శులు జనగాని అశోక్, బాడీ ఫ్రీజర్ కో ఆర్డి నెటర్ యాలాల ఎల్లస్వామి, సన్నపు కళావతి, తొగరి రేఖ, సన్నపు రాజయ్య, సన్నపు సురేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు ..

## - కాప్రాలో కొనసాగుతున్న ఫుట్ పాత్ ఆక్రమణలు...








**తెలంగాణవీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిని ప్రధాన రహాదారలకు ఇరువైపుల వెలిసిన ఫుట్ పాత్ ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగించారు. శనివారం ఇసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ ప్రధాన రహాదారికి ఇరువైపుల వెలసిన ఫుట్ పాత్ లను, ఆక్రమ నిర్మాణాలను తొలగించారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపట్ టౌన్ ప్లానింగ్ , ట్రాఫిక్ , లా అండ్ ఆడర్ పోలీసుల సమక్షంలో ఫుట్ పాత్ ల ఆక్రమణలను తొలగించారు. నిత్యం ఇక్కడ ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అసలే అంతంత మాత్రన ఉన్న రోడ్లకు తోడు ఫుట్ పాత్ లను ఆక్రమించుకొవటంతో పరిస్థితి మరింత జఠిలమైతోంది. ఇసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ వైపు వెళ్లే దారి ఫుట్ పాత్ ల ఆక్రమణలతో కుదించుకుపోయి వచ్చిపోయే ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. రోడ్లపైకి వచ్చి ఫుట్ పాత్ వ్యాపారాలు చేపట్టడంతో తరచూ ఇక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. కుషాయిగూడ మార్కెట్ వద్ద ఫుట్ పాత్ లు ఆక్రమణలతో ఆర్టీసీ బస్సులకు మార్కెట్ వచ్చే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదికారులు ఇక్కడి ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించడంపై పలువురు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొర్టు సమీపంలో చౌరస్తా సమీపంలో, కుషాయిగూడ మార్కెట్ పరిసరాల్లో తొలగించిన ఫుట్ పాత్ లు తిరిగి పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని అన్ని ప్రధాన రహాదారులపై అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. మల్లాపూర్, నాచారం , హౌజింగ్ బోర్డు, మల్లాపూర్ ఎన్ ఎఫ్ సి బ్రిడ్జి మొదలుకొని నాచారం హబ్సిగూడ చౌరస్తా వరకు, కాప్రా రాధిక చౌరస్తా నుంచి దమ్మాయిగూడ, ఇసీఐఎల్ నుంచి సైనిక్ పురి చౌరస్తా వరకు రోడ్లకు ఇరువైపుల వెలిసిన ఫుట్ పాత్ లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# భారీ ధరపలికిన ఎంఎల్ఆర్, అక్షయకాలనీల గణేశ్ లడ్డు

## - 5.20 లక్షలకు గణేష్ లడ్డు దక్కించుకున్న అలజింగి అరుణ కిశోర్ నాయుడు

**తెలంగాణ వీణ/నాచారం:** ఎంఎల్ఆర్.అక్షయ కాలనీల గణేశ్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు నిత్యం పూజలందుకున్న గణనాధునికి కాలనీల ప్రజలు ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ అక్షయ కాలనీల గణేశ్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో తొలిసారిగా జరిగిన గణేశ్ లడ్డు వేలం పాట పోటాపోటీగా జరిగింది. చివరకు ఎంఎస్ఆర్ కాలనీకి చెందిన అలజింగి అరుణ కిశోర్ నాయుడు లడ్డును 5 లక్షల 20 వేల రూపాయలకు వేలంపాటపాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అలజింగి అరుణ కిశోర్ నాయుడు మాట్లాడుతూ.. గణేశ్ లడ్డు తమకు దక్కడం అదృష్టమన్నారు.విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలు తమ కుటుంబంతో పాటు కాలనీవాసులందరిపైన ఉండాలని వేడుకుంటున్నామని పేర్కొన్నారు. వేలంపాటలో అధిక ధరకు గణేశ్ లడ్డును దక్కించుకున్న అలగింజి అరుణ కిశోర్నాయుడు దంపతులను ఉత్సవ కమిటి ప్రతినిధులు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి బీజేపి బోడుప్పల్ పట్టణ కమిటి ప్రధాన కార్యదర్శి ఏర్పుల మహేశ్తో పాటు గణేశ్ ఉత్సవ కమిటి కన్వీనర్ అలజింగి కిశోర్ నాయుడు. కో కన్వీనర్ ఉప్పల దేవరాజు, సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి. అనంత రెడ్డి, దత్తు. కె.శశిధర్ రెడ్డి.ఉపేందర్, నవీన్, రమేశ్. సుధాకర్, శివారెడ్డిలతో పాటు వివిధ కాలనీలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



# నాగారం మున్సిపాలిటీలో బీజేపీ సభ్యత్వ నమోదు..

## - మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**తెలంగాణవీణ/కీసర :** కేంద్ర ప్రభుత్వ పధకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ సభ్యత్వ నమోదును బారీగా పెంచాలని మల్కాజిగిరి ఏంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం నాగారం మున్సిపాలిటీలో జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సభ్యత్వ కార్యక్రమంలో ఈటల పాల్గొన్నారు. ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లాల తిరుమలరెడ్డి, శ్యాంసుందర్ శర్మ , మునుగంటి సురేష్ , మున్సిపల్ అధ్యక్షులు వేణు , శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ సూర్య శేఖర్ రెడ్డి, రవీందర్, నక్క కిషోర్ సురేందర్, జంగారెడ్డి, పోతన శెట్టి , వెంకటేశ్వరరావు , కొర్ర వెంకటేశ్వరావు , అక్కల సురేష్ ఈటల రాజేంద్రనగర్లు పాల్గొన్నారు. మున్సిపల్ సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ ఈటల చేతుల మీదుగా సభ్యతాన్ని అందుకున్నారు.



# స్వచ్ఛతహీ సేవలో ప్రజలు భాగస్వాములు కావాలి: మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి




**తెలంగాణవీణ/కీసర:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందగా పాల్గొవాలని నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డు, 6 వ వార్డులో చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాగారం పురపాలక సంఘ కార్యాలయం నుండి వికాస్ నగర్ , హనుమాన్ల టెంపుల్ రోడ్లను స్లీపింగ్ చేయడంతో పాటు ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో, ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త చెదారాన్ని వేయకుండా స్వచ్ఛ ఆటోలకే తడి పోడి చెత్తలను అందజేసి పరిశుభ్రత పాటించాలని కోరారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి రాజేందర్ కుమార్ ,6 వ వార్డు కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల్లో పౌష్టికాహారంపై అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ చంద్రారెడ్డి



**తెలంగాణవీణ/కీసర:** పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ 18 వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో నికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని చిన్నారుల్లో , గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి పోషణ్ అభయన్ అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారనీ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎడుగురి గర్భిణీ స్త్రీలకు ఒక్కొక్కరికి రూ. 1000 అందజేసి సామూహిక శ్రీమంతాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ సీడీపీఓ శారద, మున్సిపల్ మేనేజర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్స్ హరిబాబు, శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు

# ఉచిత దంత వైద్య శిబిరం...



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో బాపూజీ నగర్ లో ని ప్రభుత్వ బాల బాలికల పాఠశాల లో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్..ఇందులో భాగంగా శనివారం పిల్లలకు దంత పరీక్షల ను నిర్వహించిన దంత వైద్యులు పలు జాగ్రత్తలు ,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు నారాయణ, లక్ష్మణ్, యాదయ్య తో పాటు పాఠశాల హెడ్ మాస్టర్ ఆశీర్వాదం, టీచర్లు పద్మావతి, సరితా రాణి,శోభ రాణి,హరనాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.


# వెంకటేశ్వర స్వామికి భక్తులు కవచం బహుకరణ

## - దాతలను సన్మానించిన జంపన ప్రతాప్..



**తెలంగాణ వీణ/కంటోన్మెంట్:** కంటోన్మెంట్ లో ప్రసిద్ధి చెందిన బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువై ఉన్న గరుడ ఆళ్వార్ విగ్రహానికి భక్తులు శ్రీనివాస్ వీరమణి , ప్రీతి రెడ్డి కవచాన్ని బహుకరించారు..ఈ సందర్భంగా శనివారం ఆలయ ట్రస్ట్ సలహాదారు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కవచం అందజేసిన భక్తులతో ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం శాలువాతో సత్కరించారు. ఆలయానికి సహాయ సహకారాలు అందించాలనుకునే దాతలు ఆలయ కమిటీ ని సంప్రదించాలని జంపన ప్రతాప్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ జగన్నాథం యాదయ్య , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ం

# గాంధీ భవన్‌లో సందడే సందడి



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** హైదారాబాద్ లోని గాంధీ భవన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్త లతో కిట కిట లాడింది.వివిధ జిల్లాల నాయకులు కార్యకర్తలు గాంధీ భవన్ కు శనివారం చేరుకొని సమావేశాల్లో పాల్గొన్నారు. నిజామాబాద్.వరంగల్ నల్గొండ జిల్లాల కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు ఎం పి లు సీనియర్ నాయకులు.అధ్యక్షులు మాజీ ఛైర్మెన్ లు హాజరై వివిధ శాఖల గురించి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో చర్చలు జరిపారు.దీంతో గాందీ భవన్ మొత్తం బయట వాహనాల తో నిండి పోయింది.

# గణనాధుడి వద్ద అన్నసమారాధన చేపట్టిన సతీష్ రెడ్డి

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండప వద్ద, శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, నిర్వాహకులు భక్తులకు అన్నసమారాధన ఏర్పాట్లు చేశారు. గత 15 రోజులుగా, ఇక్కడ ప్రతిరోజు భక్తితో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలచే కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.శనివారం భారీ ఊరేగింపు అనంతరం, గణేశుని నిమజ్జనానికి తరలించారు, ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, మైఖేల్ ,అరవింద్ రెడ్డి, ఫణికుమార్, రేష్మ తదితరులు స్థానిక నాయకులు పనులు పాల్గొన్నారు.



## తిరుమల పవిత్రతను కాపాడాలి..







**తెలంగాణవీణ/కాప్రా:** తిరుమల పవిత్రతను కాపాడాలని కోరుతూ శనివారం కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ ఎబీకే భక్త బృందం గురు స్వామి వాసిరెడ్డి శివ ప్రసాద్, మాజీ కార్పరెటర్ కొత్త రామారావుల ఆధ్వర్యంలో అన్నపూర్ణ ఎస్టేట్ నుండి భవాని నగర్ మీదుగా రాధిక చౌరస్తా, ఈసిఐఎల్ నుంచి కుషాయిగూడ వేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో వెయి కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో నీరు కొండ సతీష్ బాబు, రఘు ఎన్ పి బోస్, హిందూస్తాన్ శ్రీను, ఎస్ ఆర్ శ్రీను అశోక్ గౌడ్, జ్ఞానేశ్వర్, బుజ్జి,రామారావు ,హరినాథ్, రంగస్వామి, గంగాధర్, పుల్లారావు, ఎర్ర శ్రీనులు పాల్గొన్నారు

## గణనాథుడి లడ్డు వేలం....



**తెలంగాణా వీణ/దుండిగల్:** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట గాజుల బస్తీ శ్రీ మారుతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి లడ్డు వేలంపాట నిర్వహించడం జరిగింది. బాసెట్టి నవీన్ వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొని పెద్ద లడ్డు రెండు లక్షల 50 వేల రూపాయలకి కైవసం చేసుకోవడం జరిగింది. చిన్న లడ్డు 85000 రూపాయలకు అరుణ్ కైవసం చేసుకున్నాడు. ఈ మహాగణపతి లడ్డు వేలంపాటలో పొందడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్టు లడ్డు కొన్న భక్తులు తెలిపారు. బిజెపి నేత ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. బిఆర్ఎస్ నాయకుడు శామీర్పేట హనుమంతరావు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను, నేతన్నలకు చేయూత పథకం చెక్కులను, గ్యాస్ సబ్సిడీ పథకం పత్రాలను, పంపిణీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వైఎస్ఎన్ గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మీ షాధిముబారక్, చేనేత మరియు జౌలీ శాఖ నేతన్నలకు చేయూత త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా లబ్ధిదారులకు చెక్కులను,గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, లబ్ధిదారులు పాల్గోన్నారు.



# గ్లోబల్ సిటీకి మరో నగిషీగా ఫ్యూచర్ సిటీ

గ్లోబల్ సిటీగా దినదినాభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరం నాలుగో నగరానికి నాంది పలికింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు తోడుగా సైబరాబాద్ ఏర్పడినప్పటికీ రోజు రోజుకు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య పెరగడాన్ని పరిగణలోకి తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. పెట్టుబడులను ఆకట్టుకోవడంతో పాటు నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అందిపుచ్చుకోవాలనుకునే ప్రపంచ ప్రఖ్యాత సంస్థలకు ఇదో మెరుగైన అవకాశంగా అభివర్ణిస్తున్నారు.దేశ వ్యాప్తంగా 2010లో 700 వరకు ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 2023 నాటికి 1600లకు పెరిగింది. 2028 నాటికి వీటి సంఖ్య 2,100కు చేరుకుంటుందని భావిస్తున్నారు. దేశంలోని ఆరు ఐటీ నగరాల్లో కొత్తగా ఏర్పడనున్న జీసీసీలు 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆఫీస్ స్పెస్ ను లీజుకు తీసుకుంటాయని పరిశ్రమ వర్గాలు భావించాయి. ఈ అవకాశాన్ని అందింపుచ్చుకొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరిస్తూ నాలుగో నగరానికి నాంది పలికింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలకు చెందిన అంతర్జాతీయ కార్పోరేట్ సంస్థలు తమ ప్రధాన కార్యాలయాలకు పొరుగు, ప్రాసెస్ సేవలను అందించేందుకు నైపుణ్యంతో పాటు చవకగా మానవ వనరులు లభించే ఇతర దేశాలలో ఉప కార్యాలయాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఆ విధంగా ఇప్పటికే అనేక సంస్థలు హైదరాబాద్ లో ఉప కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయి.వేలాది మందికి ఉపాధి కల్పించాయి. నైపుణ్యమే అర్హతగా వార్షిక వేతనాలను కనీసం 5.7 లక్షల నుండి 21.8 లక్షల రూపాయల వరకు చెల్లిస్తున్నాయి. దీంతో దేశ, విదేశీ నిపుణులకు హైదరాబాద్ పని ప్రాంతంగా విరాజిల్లుతోంది. తెలంగాణకు ప్రాధాన్యమిస్తున్న కార్పోరేట్ సంస్థలను పరిగణలోకి తీసుకొని,భారీగా ఉద్యోగావకాశాలు కల్పించడం, స్థానికులకు నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో మెరుగైన వేతన వ్యవస్థలతో వారిని ఆర్థికంగా పరిపుష్టం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ ఆలోచన చేశారు. నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీంతో ఫ్యూచర్ సిటీ ఆలోచన కార్యరూపం దాల్చింది.మరి కొద్ది రోజుల్లోనే హైదరాబాద్ శివారులో సకల సౌకర్యాలతో నాలుగో నగరం దర్శనం ఇవ్వబోతుంది. దేశ వ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో 20 శాతానికి పైగా హైదరాబాద్ లో ఏర్పాటయ్యాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం ఉన్న మానవ వనరులు అందుబాటులో ఉండటం, తక్కువ జీవన వ్యయం, అనుకూల ప్రభుత్వ విధానాల కారణంగా ఆయా ఐటీ సంస్థలు బెంగుళూరు తర్వాత హైదరాబాద్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి. సైబరాబాద్ ఇప్పటికే ఐటీ కంపెనీలతో నిండిపోయింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ఐటీ కంపెనీలు ఏర్పటవుతున్నాయి. కొత్తగా తమ కార్యకలాపాలను హైదరాబాద్ నుండి ప్రారంభించాలనే ఆలోచనతో ఉన్న ప్రపంచ దేశాల సంస్థలకు అవసరమైన ఆఫీస్ స్పెస్ అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని సకల సౌకర్యాలతో అభివృద్ధి పర్చేందుకు చర్యలు చేపట్టింది.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మహేశ్వరం, కందుకూరు, ఇబ్రహీంపట్నం, మండలాల్లో భూసేకరణ చేపట్టింది.ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీతో పాటు ప్రఖ్యాత సంస్థలు, పరిశ్రమలు కొలువుదీరనున్నాయి.దాదాపు 14 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు కానుంది. అందులో విద్య, ఎలక్ట్రానిక్స్, ఔషధం, పర్యాటకం అని నాలుగు జోన్లను ఏర్పాటు చేస్తున్నారు. మరో వెయ్యి ఎకరాల్లో జపాన్ కంపెనీ పార్క్ ఏర్పాటు కానుంది. ఫ్యూచర్ సిటీలో 2 లక్షల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు ఏర్పడగలవని భావిస్తున్నారు. 'ఫ్యూచర్ సిటీ' న్యూయార్క్ను తలదన్నేలా ఉంటుందని, మౌలిక వసతులు చూసి ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు బారులు కడతాయని ముఖ్యమంత్రి



**కొలను వెంకటేశ్వర రెడ్డి,**
**ఎస్ పి, జైల్స్ ( రిటైర్డు)**
**కన్వీనర్, తెలంగాణ యూనిఫార్ముడు సర్వీసెస్ జేఏసీ**

రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. ఆయన కలల్ని నిజం చేసే దిశగా 13,972 ఎకరాల్లో అన్ని సౌకర్యాలతో నగర నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి అత్యంత కీలకం వ్యవసాయం, పరిశ్రమలు సమాంతరంగా వృద్ధి సాధించడం ద్వారానే రాష్ట్రం ఆర్థిక ప్రగతిని సాధిస్తుంది. ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడంతో పేదరికం తగ్గుముఖం పడుతుంది. కుటుంబాలు ఆర్థిక స్వావలంభన సాధించగలుగుతాయి. ప్రభత్వాలు ఉపాధి అవకావాలను మెరుగుపర్చడం ద్వారానే అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించగలవు అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు మరింత దూర దృష్టితో ముందుకు సాగాలని ఆశిద్దాం.

## ఓయూలో ఘనంగా విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు..





**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కాలేజీ ముందు వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో...తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీమ్ పాష, టీ ఏస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్, ఓయూ జేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత, ఓయూ విద్యార్థి నాయకులు వలిగొండ శ్రీనివాస్, ఇరంటి విజయ్ మాదిగ, సుమంత్, మురళి, రుక్మత్ పాష, శాంతి కుమాఎ, బోనాల నగేష్, రవి నాయక్, పల్లపు చందు, శేఖర్ యాదవ్, దప్పు గోపి, రాజు ముదిరాజ్, సయ్యద్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్య ప్రణాళికలపై నారాయణ విద్యాసంస్థల సెమినార్

**తెలంగాణ వీణ/నాచారం:** మల్లాపూర్ నోమా ఫక్షన్ హాల్ నందు నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ కార్యక్రమము చాలా ఘనంగా జరిగింది. పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్ లో ఏం చదవాలి? ఎక్కడ చదవాలి? ఎంత చదవాలి ? అన్న విషయంలో పాటు భారత దేశంలో గల ఉన్నత కళాశాల వివరాలు మరియు ఆ కళాశాలలో ఏ ర్యాంకు వస్తే సీటు దొరుకుతుంది అన్న వివరాలు పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది.ప్రతి తల్లిదండ్రికి తమ పిల్లల భవితకు ఎంత ఆలోచన చేస్తారో అంత కార్యరూపానికి ఈ కార్యక్రమం సహాయపడేలా అన్నింటిని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా విశిష్ట అతిథిగా విచ్చేసిన పవన్ కుమార్ శర్మగారు.ఐ ఐ టి, నీట్ ల గురించి పూర్తి వివరాలను అందజేశారు.ముఖ్య అతిథిగా నారాయణ పాఠశాలల ఎజీఎమ్ బాలపరమేశ్వర్ కళాశాలల ఎజీఎమ్ శ్రీనివాసరెడ్డి, దీపక్ లు పాల్గోన్నారు.బోడుప్పల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్వీన్, ఉపాధ్యాయబృందము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులందరూ పాల్గోని ఎన్నో విషయాలు తెలుసుకున్నామని చాలా ఉపయోగ కరమైన కార్యక్రమమని చెప్పడం జరిగింది.




## లక్కీ యూత్ అసోసియేషన్ ఘనంగా గణేష్ నిమజ్జనం

**- లడ్డూ వేలం పాటలో 25000 వేలకు మహా ప్రసాదం లడ్డూను కైవసం చేసుకున్న గుండ్లపల్లి హరిబాబు దంపతులు..**



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** లక్కీ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఉత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట గుండ్లపల్లి గణేష్ మండపాల వద్ద లడ్డు వేలం పాట హోరాహోరీగా సాగింది..25000 వేలకు గణపతి లడ్డూను దక్కించుకున్న గుండ్లపల్లి హరిబాబు దంపతులు..కమిటీ సభ్యులు హరిబాబు దంపతులు లకు శాలువాతో ఘనంగా సన్మానించి మహా ప్రసాదం లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్కీ యూత్ సభ్యులు కుమార్,కిషోర్,ఎల్లెష్,చిరంజీవి,రాజు,నవీన్,శ్రీను,బాలకృష్ణ, కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి కొండపైన అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణం తిలకించారు - తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:


6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL









## దిగ్గజాల సరసన చేరిన యువ ఆటగాడు గిల్ సెంచరీ

బంగ్లాదేశ్‌తో జరిగిన చెన్నై టెస్టులో టీమిండియా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ టెస్టుల్లో 5వ సెంచరీ సాధించాడు. 119 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో గిల్ 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సిక్సర్ల మార్కును కూడా దాటేశాడు. మరోవైపు.. గిల్ శతకం బాదడంతో బంగ్లాదేశ్‌కు 515 పరుగుల విజయలక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. గిల్‌కు రిషబ్ పంత్ తోడవ్వడంతో టీమిండియా భారీ స్కోరు చేసింది. ఒకానొక సమయంలో భారత్ స్కోరు 67 వద్ద మూడు వికెట్లు కోల్పోగా.. గిల్, పంత్ నాలుగో వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. టెస్టు క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్‌కి ఇది బ్యాక్ టు బ్యాక్ సెంచరీ. అంతకుముందు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో చివరి టెస్టులో సెంచరీ సాధించాడు. 2024లో శుభ్‌మన్ గిల్‌కి ఇది మూడో టెస్టు సెంచరీ. ఈ ఏడాది క్రికెట్‌లో సుదీర్ఘమైన ఫార్మాట్‌లో భారత్ తరఫున అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ఈ ఏడాది చెరో 2 టెస్టు సెంచరీలు చేశారు.

## ఆటగాళ్లందరూ నవ్వు ఆపుకోలేకపోయారు



బంగ్లాదేశ్ తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లో ఎన్నో ఆసక్తికర ఘటనలు జరుగుతున్నాయి. టీమ్ ఇండియా అటు బౌలింగు, ఇటు బ్యాటింగులో అద్భుతంగా రాణిస్తూ పటిష్ట స్థితికి చేరుకుంది. అయితే రెండోరోజు బ్యాటింగ్ చేసేటప్పుడు ఆకాశ్ దీప్ క్రీజులో ఉన్నాడు. తను బంతిని కొట్టి రన్నింగ్ చేస్తుండగా బంగ్లాదేశ్ ఫీల్డర్ హసన్ మహమూద్ బంతితో వికెట్ల వైపు కొట్టాడు. అది అనుకోకుండా ఆకాశ్ దీప్ కి గట్టిగా తగిలింది. తను నొప్పితో కిందపడి విలవిల్లాడాడు. వెంటనే ఫిజియో థెరపిస్టు పరిగెత్తుకుంటూ వచ్చారు. దీంతో మ్యాచ్ కాసేపు ఆగిపోయింది. అప్పటికి డ్రెస్సింగ్ రూమ్ లో ఉన్న కోహ్లీ ఒక జోక్ వేసేసరికి, ఆ పక్కనే ఉన్న గౌతం గంభీర్, రోహిత్ శర్మ పెద్ద పెట్టున నవ్వారు. వీరిని చూసి అక్కడే ఉన్న ఆటగాళ్లందరూ నవ్వు ఆపుకోలేకపోయారు. అసలేం జరిగింది? అన్నట్టు బయట ఉన్నందరూ ఆసక్తిగా చూశారు. మొత్తానికి.. ఈ వీడియో నెట్టింట పెద్ద వైరల్ గా మారింది. మొత్తానికి మొదటి టెస్టులో టీమ్ ఇండియా రిలాక్స్ మూడ్ లోకి వెళ్లిపోయింది. ఎందుకంటే భారత్ పటిష్ట స్థితిలో ఉండటంతో టీమ్ ఇండియా గెలుపు తథ్యమని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆటగాళ్లందరూ కూడా హాయిగా జోక్స్ వేసుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఏదేమైనా రివ్యూల విషయంలో కూడా టీమ్ ఇండియా తప్పిదాలు చేస్తోంది. సిరాజ్ బౌలింగులో జకీర్ హుసేన్ ఎల్బీ అయితే, అంపైర్ అవుట్ ఇవ్వలేదు. ఈ విషయంలో పంత్ సూచన మేరకు రోహిత్ ఆగిపోయాడు. అది చివరికి అవుట్ అని తేలింది.తర్వాత విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చేస్తుండగా.. తను ఎల్బీగా అవుట్ అయ్యాడు. ఈ విషయంలో శుభ్ మన్ గిల్ రివ్యూకి వెళ్లమని చెబుతున్నా.. కోహ్లీ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు. కోహ్లీ ఎప్పుడూ రివ్యూకి వెళతాడు. ఈసారి తను కన్ ఫ్యూజ్ అయి ఉంటాడని అంటున్నారు. బాల్ ముందు బ్యాట్ కి తగిలిందా? లేక ప్యాడ్ కి తగిలాక తగిలిందా? అనేది అంచనా వేయలేకపోయాడని అంటున్నారు. అందువల్లనే రివ్యూ తీసుకోలేదని అంటున్నారు. అయితే తను రివ్యూ తీసుకోకుండా రావడంపై కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. తీరా చూస్తే రివ్యూలో అది అవుట్ కాదు, నాటౌట్ అని తేలింది. దీంతో తల పట్టుకోవడం కోహ్లీ వంతైంది.

## విరాట్ కోహ్లీ, బాబర్ ఆజామ్‌లను పక్కనపెట్టేశాడు

యూఏఈ వేదికగా ఆఫ్ఘనిస్థాన్, దక్షిణాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి రెండు వన్డేలను ఆఫ్ఘనిస్తాన్ జైత్రయాత్ర కొనసాగించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో దక్షిణాఫ్రికాపై వారికిది మొట్టమొదటి సిరీస్ విజయం. ఇక షార్జా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లకు 4 వికెట్ల నష్టపోయి 311 పరుగులు చేసింది. ఆ జట్టు భారీ స్కోర్ సాధించడంలో 22 ఏళ్ల ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ ప్రధాన పాత్ర పోషించాడు. చారిత్రక సెంచరీతో అటు విరాట్ కోహ్లీ, ఇటు బాబర్ ఆజామ్‌లను పక్కనపెట్టేశాడు ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్. మొదటి మ్యాచ్‌లో డకౌట్ అయిన గుర్బాజ్.. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో అదరగొట్టాడు. 110 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 105 పరుగులతో రాణించాడు. ఇక రహ్మానుల్లా గుర్బాజ్‌కి ఈ సెంచరీ ఎంతో ప్రత్యేకమైనది. వన్డే క్రికెట్‌లో అతనికిది 7వ సెంచరీ కాగా.. ఈ శతకంతో ఆఫ్ఘనిస్తాన్ తరఫున వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా అవతరించాడు గుర్బాజ్. దీంతో గతంలో మహ్మద్ షాజాద్(6 సెంచరీలు) రికార్డును బద్దలు కొట్టాడు. 22 ఏళ్ల వయసులో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన ఆటగాడిగా రహ్మానుల్లా గుర్బాజ్.. పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ అజామ్‌ను అధిగమించాడు. బాబర్ అజామ్ 22 సంవత్సరాలకు 6 వన్డే సెంచరీలు సాధించాడు. అదే సమయంలో ఈ జాబితాలో విరాట్ కోహ్లీని గుర్బాజ్ సమం చేశాడు. 22 ఏళ్ల వయసులో విరాట్ కోహ్లీ కేవలం 7 వన్డే సెంచరీలు చేశాడు. ఇక్కడొక ఆసక్తికర విషయమేంటంటే.. తాను క్రికెట్‌లోకి రావడానికి ధోనినే కారణమని.. అతడి బ్యాటింగ్ స్టైల్ తనను ఇన్‌స్పైర్ చేస్తుందని గుర్బాజ్ పలు ఇంటర్వ్యూలలో పేర్కొన్న సంగతి తెలిసిందే.అంతకముందు ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. రెహ్మానుల్లా గుర్బాజ్‌తో పాటు, అజ్మతుల్లా ఉమర్జాయ్ 50 బంతుల్లో 86 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో అతడు 5 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో రహ్మత్ షా కూడా 50 పరుగులు సాధించాడు. ఇక ఈ భారీ లక్ష్యచేధనలో దక్షిణాఫ్రికా చతికిలబడింది. 34.2 ఓవర్లలో కేవలం 134 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ బావుమా 38 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్లలో రషీద్ ఖాన్ 5 వికెట్లు, ఖరోతే 4 వికెట్లు, ఒమరజై 1 వికెట్ పడగొట్టాడు.




## రికార్డులను బద్దలు కొడుతున్న ఆఫ్ఘనిస్తాన్..

### - దక్షిణాఫ్రికాపై సిరీస్ విజయం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జాలోని షార్జా క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో ఆఫ్ఘనిస్తాన్ 177 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంలో ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు రహ్మానుల్లా గుర్బాజ్, రషీద్ ఖాన్ ప్రధాన పాత్రలు పోషించారు. దింతో ఆఫ్ఘనిస్తాన్ తమ సిరీస్ విజయాన్ని నమోదు చేసింది. రెండో వన్డేలో 177 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 2–0 ఆధిక్యం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 50 ఓవర్లలో 311/4 భారీ స్కోరు చేసింది. ఇక లక్ష్య ఛేదనలో ప్రొటీస్ 34.2 ఓవర్లలో కేవలం 134 పరుగులకే ఆలౌట్ అయింది. దింతో ఆఫ్ఘనిస్తాన్ వన్డేలలో పరుగుల పరంగా వారి అతిపెద్ద విజయాన్ని అందుకున్నారు. అంతకుముందు దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో కూడా ఆఫ్ఘనిస్థాన్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాలుగవ %వాణ×% సిరీస్‌ను గెలుచుకోవడంలో ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. అంతకుముందు బంగ్లాదేశ్, జింబాబ్వే, ఐర్లాండ్‌లపై వన్డే సిరీస్‌లను గెలుచుకుంది. షార్జా మైదానంలో జరిగిన సిరీస్‌లో రెండో వన్డే మ్యాచ్‌లో రహ్మానుల్లా గుర్బాజ్ బ్యాట్‌తో ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు విజయాన్ని అందించగా, రషీద్ ఖాన్ బంతితో అద్భుతంగా బౌలింగ్ చేసాడు. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. ఇందులో రహ్మానుల్లా గుర్బాజ్ ఇన్నింగ్స్ 105 పరుగులు, ఒమర్జాయ్ అజేయంగా 86 పరుగులు, రహ్మత్ షా 50 పరుగులు చేసారు. దీనికి సమాధానంగా దక్షిణాఫ్రికా జట్టు 34.2 ఓవర్లలో 134 పరుగులకే పరిమితమై 177 పరుగుల భారీ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. వన్డే చరిత్రలో పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్థాన్‌కు ఇదే అతిపెద్ద విజయం.



## సెంచరీలతో అదరగొట్టిన గిల్, పంత్

తొలి టెస్టులో బంగ్లాదేశ్‌కు టీమిండియా 515 పరుగుల భారీ లక్ష్యాన్ని అందించింది. ఇక టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 287 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీలు చేశారు. పంత్ 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 109 పరుగులు చేశాడు. కాగా, శుభ్‌మన్ గిల్ 10 ఫోర్లు, 4 సిక్సర్లతో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు. కేఎల్ రాహుల్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రోహిత్ శర్మ 5 పరుగుల వద్ద, విరాట్ కోహ్లీ 17 పరుగుల వద్ద ఔట్ అయ్యారు. యశస్వి జైస్వాల్ 10 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్ తరఫున మెహదీ హసన్ మిరాజ్ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు తీయగా, తస్కిన్ అహ్మద్, నహీద్ రాణా చెరో వికెట్ తీశారు. ఈ క్రమంలో 634 రోజుల తర్వాత టెస్టు క్రికెట్‌లోకి పునరాగమనం చేసిన రిషబ్ పంత్ సెంచరీ సాధించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 39 పరుగుల వద్ద పంత్ అవుటయ్యాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 124 బంతుల్లో ఆరో సెంచరీ పూర్తి చేశాడు. 128 బంతుల్లో 109 పరుగులు చేసి ఔటయ్యాడు. దీంతో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ (ఆరు సెంచరీలు)ను కూడా సమం చేశాడు. ఇక మరోవైపు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే ఔటైన శుభ్‌మన్ గిల్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అదరగొట్టాడు. సెంచరీతో అతనిపై వస్తున్న ట్రోల్స్ కి చెక్ చెప్పాడు.




GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

## ఆది హీరోగా సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'




తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంటుందన్న విషయం తెలిసిందే. అయితే తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న మరో పాన్ ఇండియా సూపర్ డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించి ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్ అందరిలోనూ ఉత్కంఠను ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ఎ÷–లాన్ చేస్తున్నాం. ఈ దీపావళి సీజన్‌లో ఫ్యామిలీ చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.

# నటీమణులు ధైర్యంగా ఉండాలి

**- పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి: నటి ఐశ్వర్య రాజేశ్**



జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ వైరల్‌గా మారిన తరుణంలో చిత్ర పరిశ్రమలో వేధింపులపై నటి ఐశ్వర్య రాజేశ్ స్పందించారు. నటీమణులు ధైర్యంగా ఉండాలని తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. నేను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి దాదాపు 12 ఏళ్లు అవుతోంది. కాలానుగుణంగా ఎన్నో మార్పులు జరిగాయి. చిత్ర పరిశ్రమలో నేను ఎలాంటి వేధింపులు ఎదుర్కోలేదు. వేధింపులకు పాల్పడిన దోషులకు సరైన శిక్ష పడాలి. చిత్ర పరిశ్రమకు సంబంధించి మహిళలకు నేను ఇచ్చే సలహా ఒక్కటే. మీరు ధైర్యంగా ఉండండి. చొరవ తీసుకోవాలని ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే స్పందించండి. గట్టిగా మీ స్వరాన్ని వినిపించండని తెలిపారు. అవుట్‌డోర్ షూట్స్‌కు వెళ్లినప్పుడు సరైన వసతుల్లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. టాయిలెట్స్ కూడా సరిగ్గా ఉండటం లేదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడేళ్లపాటు శ్రమించి జస్టిస్ హేమ కమిటీ ఓ నివేదికను సిద్ధం చేసింది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండీషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇదేతరహా కమిటీని అన్ని చిత్ర పరిశ్రమల్లో ఏర్పాటుచేయాలని నటీనటులు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనే నటి రోహిణి అధ్యక్షతన కోలీవుడ్‌లో ఓ కమిటీ ఏర్పాటు అయింది. వేధింపులు ఎదురయ్యాయని ఎవరైనా తమ వద్దకువస్తే.. ఆ ఫిర్యాదును సైబర్ పోలీస్ విభాగానికి అందజేస్తామని రోహిణి తెలిపారు. దోషిగా తేలిన వారిని దాదాపు ఐదేళ్లు కోలీవుడ్ నుంచి బ్యాన్ చేస్తామని అన్నారు.

# దేవర స్పెషల్ షోలకు అనుమతి


**- ఎపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎన్టీఆర్**

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దేవర'జాన్వీకపూర్ కథానాయిక కాగా సైఫ్ అలీఖాన్ కీలక పాత్ర పోషించారు. ఈ నెల 27న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ అభిమానులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రత్యేక షోలకు అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది.టికెట్ ధరలు, స్పెషల్ షోల విషయంపై ఇటీవల 'దేవర' టీమ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ తాజాగా జీవో విడుదల చేసింది. ఈమేరకు తొలిరోజు అర్ధరాత్రి 12 గంటల షోతో పాటు ఆరు ఆటలకు అనుమతిచ్చింది. 28వ తేదీ నుంచి ఐదు ఆటలకు పర్మిషన్ ఇచ్చింది. అలాగే టికెట్ ధరలను సైతం పెంచుకోవడానికి వెసులుబాటు కల్పించింది. సింగిల్ స్క్రీన్స్‌లో జీఎస్టీతో కలిసి అప్పర్ క్లాస్ రూ.110, లోవర్ క్లాస్ రూ.60, మల్టీప్లెక్స్ థియేటర్స్‌లో రూ.135 వరకూ పెంచుకునేందుకు అవకాశం కల్పించింది.

# రొమాంటిక్ కామెడి మూవీగా రాజసాబ్

**- చిత్ర విశేషాలు పంచుకున్న మాళవిక**

వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్'తో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో సిద్ధమవుతోన్న ఈ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమారి తదితరులు ఆడి పాడనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి మాళవిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తన తాజా చిత్రం 'యుధ్రా' ప్రచారంలో పాల్గొన్న ఆమె 'రాజాసాబ్' షూటింగ్‌పై ఓ అప్‌డేట్ ఇచ్చారు. రాజాసాబ్ రొమాంటిక్ కామెడీగా రానుంది. నేను ఈ చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టబోతున్నందుకు ఆనందంగా ఉంది. ఇప్పటివరకు సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. ఇందులో నా పాత్రకు ప్రాధాన్యం ఉంది. ఇలాంటి సినిమాలో అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఇది ముస్తాబవుతోంది. ప్రస్తుతం సగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ ఇంటి భోజనానికి ఎవరైనా ఫిదా కావాల్సిందే. భోజనమంటే ఏదో ఒక కర్రీ, బిర్యానీ తెప్పించడం కాదు.. ఏకంగా పెద్దపెద్ద పాత్రల్లో ఒక గ్రామానికి సరిపోయేంత ఆహారాన్ని ఏర్పాటుచేస్తాడు. ఇప్పటివరకు నేను అలాంటి రుచికరమైన ఆహారాన్ని తినలేదు అంటూ ప్రభాస్‌పై మాళవిక ప్రశంసలు కురిపించారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. యూవీ క్రియేషన్స్ పతాకంపై ఇది రానుంది. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో హారర్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు టాక్. ఇప్పటివరకూ ప్రభాస్ చేయని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. అంతేకాదు, మూవీ విజువల్ వండర్‌లా ఉంటుందని నిర్మాత ఓ సందర్భంలో తెలిపారు. 'బాహుబలి' తర్వాత భారీ బ్జడెట్ చిత్రాల్లో కనిపించిన ప్రభాస్ పాత్ర ఇందులో రిఫ్రెషింగ్ ఉంటుందని, అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ సినిమా వచ్చే ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే.














Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written